క్లుప్తంగా

జగనన్న చేసేదే చెబుతాడు



అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ప్రజలకు చేసేదే చెబుతాడని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి అన్నారు. ఆదివాంర స్థానిక పల్లవువీధి, బ్రాహ్మణవీధి, ఒకటి, రెండు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పార్టీకి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణను చూసి జనసేన, టీడీపీలు కుట్ర పన్నుతున్నాయన్నారు. జగనన్న వజ్ర సంకల్పం ముందు ఇవేమీ పనిచేయవన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయటానికి కార్యకర్తలు నాయకులు సమష్టిగా కృషి చేయాలన్నారు. ఈ ఎన్నికలలో పార్టీ విజయానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో నంబూరు శంకరరావును ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, నిమ్మా విజయ సాగర్‌బాబు, రాఘవాపురపు రమేష్, కోట హరిబాబు, నాయుడు రాంబాబు, నండూరి కరుణకుమార్, పలుకూరి రోశిబాబు తదితరులు పాల్గొన్నారు.

నంబూరు శంకరరావు విజయాన్ని కాంక్షిస్తూ

పెదకూరపాడు: పెదకూరపాడు ఎమ్మెల్యేగా నంబూరు శంకరరావు మరోసారి గెలవాలని కోరుతూ బాలినేనిప్రసన్న సుధాకర్ దంపతులు ఆదివారం సత్తెమ్మ తల్లి అమ్మవారిని మొక్కుకున్నారు. నైవేద్యం పొంగలి సమర్పించారు.మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగానూ, పెదకూరపాడుకు రెండోసారి నంబూరు శంకరరావు ఎమ్మెల్యేగా విజయం సాధించేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా వందమందికి భోజనాలు పెట్టారు.

ఘనంగా షేక్ ఖుదావన్ వర్ధంతి

క్రోసూరు: హార్మోనియం వాద్యకారులు షేక్ ఖుదావన్ 23 వ వర్ధంతిని క్రోసూరు లోని షేక్ ఖుదావన్ కళా వేదికలో ఘనంగా నిర్వహించారు. ఖుదావన్ చిత్రపటానికి ఘంటసాల కళా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళా సమితి గౌరవాధ్యక్షులు శిఖా శాంసన్, కార్యదర్శి షేక్ మస్తాన్, భాష, షఫీ, పోతుగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

విశ్వసనీయ నేత సీఎం వైఎస్.జగన్

- మరింత సంక్షేమాన్ని అందించే మేనిఫెస్టో
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- వెన్నాదేవిలో ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



పార్టీ శ్రేణులతో మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: ప్రజల్లో విశ్వసనీయత, జనాదరణ కలిగిన ఏకైక నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, ఒకసారి చెప్పాడంటే తప్ప కుండా అమలు చేస్తారని, అందుకు అనుగుణంగా వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను ప్రజల కోసం విడుదల చేశారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మండలం వెన్నాదేవి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ సీపీ విడుదల చేసిన మేనిఫెస్టోలో అమ్మఒడి పథకం లబ్ధిని రూ. 15 వేల నుంచి రూ.17 వేలకు పెంచారని, పింఛన్ నగదు రెండు విడతల్లో రూ.3,500, రైతుభరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచనున్నట్లు ప్రకటించార న్నారు.

లబ్ధిదారులే పార్టీ అంబాసిడార్లు : అంబటి

ఇప్పటిదాకా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలందుకున్న లబ్ధిదారులే పార్టీ బ్రాండ్ అంబాసిడార్లు అని మంత్రి అంబటి అభివర్ణించారు.ముఖ్యమంత్రి ప్రకటించిన మేనిఫెస్టో పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తోందన్నారు. పథకాల న్నింటినీ కొనసాగిస్తూనే వాటిని విస్తరించడం, మెరుగు పరచడం శుభ పరిణామం అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను,



వెన్నాదేవిలో ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి అనిల్ కుమార్ యాదవ్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

ప్రచార నిమిత్తం వెన్నాదేవికి వచ్చిన సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటికి మహిళలు ఎదురేగి హారతులు పట్టారు. దిష్టి తీశారు. ప్రచార రథంపై ఆయన వెంట అశేష జనం తరలిరాగా ప్రధాన వీధుల్లో పర్యటించారు. అనంతరం ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తల నివాసాలకు వెళ్లి ఎన్నికల నిర్వహణ, స్థానిక సమస్యలపై చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబుకి స్థానిక నాయకులు పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమ రావు, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయ భాస్కరరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెండెం బాబురావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్, ధూళిపాళ్ల ది ఆంధ్రా బ్యాంక్ రైతు సేవా సహకార సంఘం ఛైర్మన్ నల్లబోతు శివనారాయణ, షేక్ ఎలవర్తిపాటి ఇస్మా, సంకటి శ్యాంసన్, గ్రామ సర్పంచ్ చెరుకూరి వన్నూర్, గొడుగుల సుబ్బారావు, రవిచంద్రన్, రాట్నాల రాగయ్య, పచ్చా శ్రీనివాసరావు, యాంపాటి కోటిరెడ్డి, తదితరులు ఉన్నారు.

పేదోడికి న్యాయం జగన్‌తోనే సాధ్యం

ఎమ్మెల్యే శంకరరావు తనయుడు కల్యాణ చక్రవర్తి

క్రోసూరు: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మరోసారి అవకాశమిస్తే రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్ గా మారుస్తారని పెదకూరపాడు ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు తనయుడు కల్యాణ చక్రవర్తి అన్నారు.

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే పేదల జీవితాల్లో మెరుగైన మార్పు వస్తుందన్నారు. క్రోసూరు లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించగా ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే పేదల్లో శత శాతం సాధికారత సాకారమవుతుంద న్నారు. కరోనా కష్టకాలం లోనూ అక్క చెల్లెమ్మలకు ఆసరా, అన్నదాతలకు భరోసా ఇచ్చారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారన్నారు. సంక్షేమ పాలన కావాలంటే ఒక ఓటు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు, మరో ఓటు ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు ఫ్యాన్



క్రోసూరులోని ఓ హోటల్‌లో బిర్యానీ వడ్డిస్తున్న కల్యాణ చక్రవర్తి

గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా పెరికపాడు గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త బయ్యవరపు హనుమాన్ కల్యాణ చక్రవర్తి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

చర్చి ప్రారంభోత్సవంలో

బాలెమర్రు గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో కల్యాణ చక్రవర్తి పాల్గొన్నారు. ఈసందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

వడ్డెర సంక్షేమ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు తన్నీరు రాజీనామా

సత్తెనపల్లి: వడ్డెర సంక్షేమ సంఘ నియోజకవర్గ అధ్యక్ష పదవికి తన్నీరు శ్రీనివాసరావు ఆదివారం రాజీనామా చేశారు. ఉపాధ్యక్షునిగా ఉన్న చల్లా పుల్లారావుకు అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఇక పై పూర్తి కాలం వైఎస్సార్ సీపీ ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతానని తన్నీరు తెలిపారు.సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని ఆయన తెలిపారు.

విఘ్నేశ్వరస్వామి వార్షికోత్సవం

పెదకూరపాడు: 75త్యాళ్ళూరులో విఘ్నేశ్వర స్వామి దేవాలయ 25వ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారికి పంచామృతలతో అభిషేకాలు, అష్టోత్తర శతనామపూజలు చేశారు.

మేనిఫెస్టోలో చేయగలిగిందే చెప్పాలి

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట : మేనిఫెస్టో అంటే చేయగలిగేవే చెప్పాలి.. చెప్పినవి ఎంత కష్టమొచ్చినా ఆచరణలో చూపించాలి.. అలవికాని హామీలతో చంద్రబాబులా తుంగలో తొక్కడం సరికాదని పెదకూరపాడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి , స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో అన్నివర్గాలకు మేలు చేకూర్చేదిలా ఉందన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే కేవలం బ్యాంకులలో రుణాలు పొందినవారికే లాభిస్తుందన్నారు. అది ఆలోచించే ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన రూ.13500లనుంచి రూ.16వేలకు పెంచడం జరిగిందన్నారు. దీనివల్ల భూములున్న ప్రతి రైతుకూ ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రజలకు ముఖ్యమంత్రిపై నమ్మకముందన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగానే మేనిఫెస్టో రూపొందించారని నంబూరు చెప్పారు. కరోనాకాలంలోనూ ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా సకాలంలో ఇచ్చిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. నవరారత్నాలను యథావిధిగా కొనిసాగిస్తూ మరికొన్ని ఉపయోగరమైన అంశాలను జోడించడం జరిగిందన్నారు. ఇప్పుడుకూడా సాధ్యమయ్యే పథకాలనే మేనిఫెస్టోలో పొందుపరచారని చెప్పారు. గతంలో కారు, ఆటో డ్రైవర్లకు మాత్రమే వాహనమిత్ర వర్తించేదని ఇప్పుడు వాళ్లతో పాటు లారీ, టిప్పర్ల డ్రైవర్లకు, సొంత వాహనాలున్న డ్రైవర్లకూ వర్తిస్తుందన్నారు. రూ.25వేల లోపు జీతాలు తీసుకునే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లకూ సంక్షేమ పథకాలు వర్తించేలా ఎన్నికల ప్రణాళిక ఉందన్నారు. చంద్రబాబు 600 హామీలతో ఇచ్చిన గత మేనిఫెస్టో వెబ్ సైట్లో ఎందుకు దొరకడం లేదో ప్రజలు గమనించాలన్నారు.

రుణమాఫీ చేస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని, డ్వాక్రా రుణాలు రద్దు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక ఒక్కటైనా అమలుచేశారా అంటూ ప్రశ్నించారు. అధికారానికై ఎన్ని అబద్ధాలైనా చెబుతారని, ఎవరితోనైనా పొత్తుపెట్టుకోవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని నంబూరు ఎద్దేవా చేశారు. ఇప్పుడు కూటమిగా జతకట్టి సూపర్ సిక్స్ అంటూ మోసం చేయడానికి వస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నంబూరు శంకరరావు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, మాజీ ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, సర్పంచ్ జాని, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సాతర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోతో ప్రజా సంక్షేమం

- మంత్రి అంబటి సతీమణి విజయలక్ష్మి
- పట్టణంలోని 23వ వార్డులో ఎన్నికల ప్రచారం



పట్టణంలోని 23వ వార్డులో ఎన్నికల ప్రచారంలో అంబటి విజయలక్ష్మి

సత్తెనపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాజాగా ప్రకటించిన మేనిఫెస్టోతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని మంత్రి సతీమణి అంబటి విజయలక్ష్మి అన్నారు. పట్టణంలోని 23వ వార్డులో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లారు. వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని, తద్వారా జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ప్రచారానికి ముందు ఐదులాంతర్ల కూడలిలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు.కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి తోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కంచుకోట.. నకరికల్లు

- సత్తెనపల్లి అసెంబ్లీ అభ్యర్థి అంబటి రాంబాబు
- అంబటికి ఘనస్వాగతం పలికిన నకరికల్లు వాసులు

నకరికల్లు: వైఎస్సార్‌సీపీ కంచుకోట నకరికల్లు అని, మండల ప్రజల అండ పార్టీకి ఎల్లప్పుడూ ఉంటుందని, వారి ఆదరణ మరువలేనిదని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి, సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నకరికల్లులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని నాయకులను, కార్యకర్తలను కలిశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీకి అండగా నిలిచి అత్యధిక మెజారిటీ సాధించేందుకు కృషిచేయాలని కోరారు. అనంతరం ప్రచారరథంపై గ్రామంలోని వీధులన్నీ కలియ తిరిగారు. ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటికి ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలు దిష్టి తీసి, హారతులు పట్టారు. మంత్రి అంబటి చిన్నారులను ఆప్యాయంగా ముద్దుచూస్తే లాలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టిన ఏకైన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారని అన్నారు. 2024లోనూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాభివృద్ధి అందేలా మేనిఫెస్టో రూపొందించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పరసా అంజమ్మ, మండల ఉపాధ్యక్షులు మేడం ప్రవీణ్ కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బిబాషా, కో ఆప్షన్ సభ్యుడు డాక్టర్ షేక్.హుస్సేన్, మైనారిటీ విభాగం అధ్యక్షుడు షేక్.దావూద్, పీఏంసి ఛైర్మన్ ముప్పాళ్ల మస్తాన్‌వలి, యూత్ అధ్యక్షుడు గుత్తికొండ నన్నేసా, ఎంపీటీసి సభ్యుడు షేక్.హుస్సేన్‌బి సలీల్, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, రుసుం శ్రీనివాసరావు పలువిభాగాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బృగుబండ...అభివృద్ధే మది నిండా

- రూ.2.32 కోట్లతో నాడు–నేడులో మారిన మూడు పాఠశాలల రూపురేఖలు
- రూ.43.60 లక్షలతో గ్రామ సచివాలయం
- రూ.21.80 లక్షలతో రైతుభరోసా కేంద్రం
- రూ.17.50 లక్షలతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్
- గ్రామంలో అభివృద్ధికి మొత్తం రూ.5.13 కోట్లు
- డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.27.26 కోట్లు ఖర్చు

ఏ ప్రాంతంలోనైనా అభివృద్ధి అంటే ..స్థిరాస్తి వ్యాపారం కాదు. అక్కడి మానవ వనరుల జీవన శైలిలో కనిపించే మెరుగైన పురోగతినే ప్రామాణికంగా తీసుకోవాలని ఆర్థికశాస్త్రవేత్త , నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ ఏనాడో చెప్పారు. ఇవే మాటలను సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్షరాలా నిజం చేశారు. పల్లెల స్థితిగతులు మార్చాలనే సంకల్పంతో అనేక సంస్కరణలను ఆచరణలో నిజం చేసి చూపించారు. ఫలితం గ్రామాల్లో అభివృద్ధి కాంతులీనుతోంది. గ్రామ సచివాలయం .. రైతు భరోసా కేంద్రం... వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్.. విశాలమైన అంతర్గత రహదారులు, మురుగు కాల్వల అభివృద్ధితో పల్లెలు నూతన శోభను సంతరించుకుంటున్నాయి. ఈ మాటలకు సత్తెనపల్లి మండలం బృగుబండ గ్రామం అద్దం పడుతోంది. – సత్తెనపల్లి





నాడు–నేడులో తీర్చిదిద్దిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

అంబటి చొరవతో...

2014–19 నాటి టీడీపీ హయాంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న బృగుబండ..ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రగతిబాటపట్టింది. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు గ్రామాభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపారు. విద్య, వైద్య, ఆరోగ్యంతోపాటు మౌలిక రంగాల్లో వసతుల కల్పనకు నిధుల వరదపారించారు. బృగుబండలో ఇప్పటిదాకా అన్ని రంగాల్లో అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం రూ. 5.13 కోట్లను మంజూరు చేసింది. గ్రామంలో పురోగతి జాబితాను పరిశీలిస్తే....

బృగుబండ స్వరూపం

విస్తీర్ణం	- 4, 998 ఎకరాలు
కుటుంబాలు	- 913
జనాభా	- 3,428
పురుషులు	- 1,701
మహిళలు	- 1,727

- రూ.43.50 లక్షలతో సచివాలయ భవనం
- రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం
- రూ.17.50 లక్షలతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం
- రూ.2.32 కోట్లతో నాడు–నేడులోపాఠశాలల ఆధునికీకరణ ■ రూ.34.66 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం ■ రూ.3.97 లక్షలతో ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ ఫెసిలిటేటర్,టాయిలెట్లు
- రూ.10.50 లక్షలతో గ్రావెల్ రోడ్లు ■ రూ.2.34 లక్షలతో ఎంపీపీ(ఎల్ఈ) పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం ■ రూ.49 వేలతో గ్రామ పంచాయతీ భవనానికి హంగులు ■ రూ.6.68 లక్షలతో ఓపెన్ బావెల్ మరమ్మతులు ■ రూ.4.28 లక్షలతో సిమెంట్ కల్వర్టులు, రూ.1.29 లక్షలతో సిమెంట్ కాలువల నిర్మాణం రూ.2.59 లక్షలతో బోర్‌వెల్,మోటార్
- రూ.1.57 లక్షలతో ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ లెవెలింగ్ ■ రూ.4.43 లక్షలతో కచ్చా కాల్వలు
- రూ.2.13 లక్షలతో ఎస్‌డబ్ల్యూపీసీ ఆర్చ్, ఫామ్‌పాండ్ నిర్మాణం
- రూ.1.24 కోట్లతో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయి ఏర్పాటు ప్రతిపాదనదశలో ఉంది.



సచివాలయ భవనం



వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్



సచివాలయ భవనం



నిర్మాణంలో ఉన్న మరో పాఠశాల భవనం

ప్రత్యక్ష, పరోక్ష పద్ధతిలో లబ్ధి ఇలా...

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	నగదు (రూ.లలో)
అమ్మ ఒడి	416	1,99,60,509
జగనన్న విద్యా దీవెన	254	84,68,743
జగనన్న వసతి దీవెన	181	35,14,924
రైతుభరోసా	703	3,49,65,100
పంటల బీమా	30	3,67,066
సున్నా వడ్డీ పంట రుణాలు	176	6,80,994
పెట్టుబడి రాయితీ	05	32,730
వైఎస్సార్ పెన్షన్ కానుక	604	5,62,80,750
వైఎస్సార్ చేయూత	140	67,12,500
ఆసరా	677	2,73,70,399
సున్నావడ్డీ	837	16,35,023
కాపు నేస్తం	161	69,45,000
ఈబీసీ నేస్తం	38	10,80,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	219	1,06,58,210
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	149	10,26,425
గృహాలు	98	1,06,20,484
వైఎస్సార్ బీమా	13	17,50,000
వాహన మిత్ర	12	3,50,000
చేదోడు	11	2,80,000
కోవిడ్ అసిస్ట్	1,039	10,39,000
జగనన్నతోడు(వడ్డీ)	15	6,288
ఇళ్ళస్థలాలు	124	3,05,04,000
విద్యాకానుక	295	20,95,090
ట్యాబ్‌లు	50	6,61,100
జగనన్న తోడు(లోన్స్)	119	22,15,661
జగనన్న గోరుముద్ద	299	29,62,193
వైఎస్సార్ సంపూర్ణపోషణ్	222	41,58,060
మొత్తం	8,015	27,26,64,916



శీతల స్వచ్ఛ మంచినీటి యంత్రం

ఊర్లోనే వైద్య సేవలు



గతంలో జ్వరం వచ్చినా.. చిన్నపాటి జబ్బు చేసినా సత్తెనపల్లి వెళ్లాల్సిన పరిస్థితి. ఇప్పుడా పూర్తిగా మారిపోయింది. ఊర్లోనే హెల్త్ క్లినిక్ నూతనంగా నిర్మించారు. రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయి. ఫ్యామిలీ డాక్టర్ సేవలు, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. మా ఊరి రూపురేఖలే మారిపోయాయి.

–గండు పద్మావతి, సర్పంచ్,బృగుబండ

చూడముచ్చటగా పాఠశాలలు



మా ఊరి పాఠశాలలను చూస్తుంటే చూడముచ్చటగా ఉన్నాయి. గతంలో అంతర్గత రహదార్లుక చాలా ఇబ్బందులు పడ్డాం. వర్షాకాలం బయటకు వెళ్లాలంటే కష్టంగా ఉండేది. ఈ ప్రభుత్వం వీధివీధినా సీసీ రోడ్లు, మురుగు కాలవలు నిర్మించింది. వసతులన్నీ కల్పించడంతో సమస్యలు తొలగాయి.

–అన్నదాసు శ్రీనివాసరావు, ఎంపీటీసీ, బృగుబండ

ఊర్లోనే ప్రభుత్వ కార్యాలయాలు



ఒకప్పుడు ఏ పని కావాలన్నా మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుణ్యమాని గ్రామ సచివాలయం తో పాటు అన్ని కార్యాలయాలతో మా ఊరు కళకళలాడుతోంది. కుల,మత, రాజకీయాలకతీతంగా అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమం అందుతోంది.ఇంతకంటే ఏం కావాలి మాకు.

–ఇనుకొల్లు దేశిబాబు, వైఎస్సార్ సీపీ నేత, బృగుబండ

జనసేన నుంచి వైఎస్సార్ సీపీలోకి

మంత్రి అంబటి రాంబాబు సమక్షంలో చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మంత్రి అంబటి, నాయకులు

సత్తెనపల్లి: రాజుపాలెం మండలం పెదనెమలిపురి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు కంచర్ల రాము, యర్రంశెట్టి వెంకటేశ్వరరావులు ఆదివారం వైఎస్సార్ సీపీ గూటికి చేరారు. మంత్రి అంబటి రాంబాబు సమక్షంలో పార్టీబాట పట్టారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, ధూళిపాళ్ల ది ఆంధ్రా బ్యాంక్ రైతు సేవా సహకార సంఘం మాజీ ఛైర్మన్ తోట లక్ష్మీనారాయణ, నాయకులు కావటి రామాంజనేయులు, పసుపులేటి రామాంజనేయులు ఉన్నారు.

మంచి చేశాం..మళ్లీ ఆశీర్వదించండి : నంబూరు

పెదకూరపాడు: మంచి చేశాము... మళ్లీ ఆశీర్వాదించండి అని ఎమ్మెల్యే, పెదకూరపాడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు అన్నారు. ఆదివారం మండలంలోని బలుసుపాడు, పాటిబండ్ల గ్రామాల్లోని 8 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.వారికి పార్టీ కండువ కప్పి శంకరరావు ఆహ్వానించారు. ఈసందర్భంగా శంకరరావు మాట్లాడుతూ పెదకూరపాడును ఆదర్శ నియోజకరవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. సంక్షేమం, అభివృద్ధి చూసి టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు.

వైఎస్సార్ సీపీలోకి ఊటుకూరు టీడీపీ కార్యకర్తలు

ఊటుకూరు(క్రోసూరు): ఊటుకూరు లో టీడీపీకి చెందిన 10 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్‌సీపీ గూటికి చేరారు. పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు దంపతుల సమక్షంలో వీరు పార్టీ బాటపట్టారు.



బలుసుపాడులో వైఎస్సార్ సీపీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న నంబూరు శంకరరావు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి

బెల్లంకొండ: న్యూ చిట్యాల గ్రామానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి సమక్షంలో పార్టీ గూటికి చేరారు..

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి..
టీడీపీ కార్యకర్త వైఎస్సార్ సీపీలోకి చేరిక

రాజుపాలెం: రాజుపాలేనికి చెందిన టీడీపీ కార్యకర్త పెమ్మా గురవయ్య వైఎస్సార్ సీపీలో చేరారు. గణపవరం పాశం శ్రీనివాసరెడ్డి, చెవుల స్వామి సమక్షంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి పెమ్మా గురవయ్యకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

దొడ్లేరులో శంకరన్న సోషల్ మీడియా టీం ప్రచారం



దొడ్లేరు–1లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శంకరన్న టీం

దొడ్లేరు(క్రోసూరు): మండలంలోని దొడ్లేరు గ్రామాన్ని సీఎం జగన్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే నంబూరుశంకరరావు ప్రగతిబాట పట్టించారని పార్టీ సోషల్‌మీడియా టీం తెలిపింది. దొడ్లేరు–1 పరిధిలో శంకరన్న కోసం కార్యక్రమంలో భాగంగా బృంద సభ్యులు ఇంటింటికీ వెళ్లి గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. నంబూరు శంకరరావు హయాంలో గ్రామానికి జరిగిన ప్రగతిని కరపత్రాల పంపిణీతో వివరించారు. దొడ్లేరుకు ఎమ్మెల్యే నంబూరుశంకరరావు రూ.12.60 కోట్ల తో అభివృద్ధి పనులతో పాటు రూ.51.09 కోట్లను సంక్షమం ద్వారా లబ్ధిదారులకు అందించారన్నారు. ఎమ్మెల్యే నంబూరుశంకరరావును మరోసారి గెలిపించాలని కోరారు.